ఉదయం

మంగళవారం 10 అక్టోబర్ 2023

# ఫ్రాంఛైజ్‌లుగా కిసాన్ అగ్రిమాల్‌లు



కిసాన్ అగ్రి మాల్ విధి విధానాల బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర, నాబార్డు సీజీఎం సుశీల చింతల

బుద్వేల్, అక్టోబర్9(ప్రభాత ఉదయం):కిసాన్ అగ్రి మాల్ (కామ్) ఫ్రాంఛైజ్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రాజేంద్రనగర్ మేనేజ్ లో ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. చంద్ర శేఖర సమక్షంలో విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల, మేనేజ్ కు చెందిన డైరెక్టర్ డా. శరవణన్ రాజ్ లు పాల్గొన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో సక్సెస్ ఫుల్ కంపెనీలను రూపొందించడానికి సేవలందించే సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ అగ్రిప్రెన్యూర్షిప్ (సిఐఏ)ని మేనేజ్ నిర్వహిస్తుందని అలాగే వ్యవసాయ రంగ సవాళ్లను పరిష్కరించడానికి అగ్రి స్టార్టప్లను ప్రోత్సహించడంపై సీఐఏ యొక్క ప్రాథమిక దృష్టి సారిస్తుందని డాక్టర్ పి. చంద్ర శేఖర పేర్కొన్నారు. కిసాన్ అగ్రి మాల్‌ని సంస్థ మొదట ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో తన స్వంత రిటైల్ అవుట్లెట్లతో ప్రారంభమై గత మూడు సంవత్సరాలలో, కిసాన్ అగ్రి మాల్ బహుళ జాతీయ కంపెనీలతో భాగస్వామ్యం చేయడం, రీబ్రాండింగ్ చేయడం, తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించడం, డీలర్ నెట్వర్క్ ను ఏర్పాటు చేయడం, అవుట్పుట్ లింకేజీ వ్యాపారంలోకి ప్రవేశించడం ద్వారా గణనీయమైన వృద్ధిని సాధించింది. ఈవిధంగా, కిసాన్ అగ్రి మాల్ ని గత మూడు సంవత్సరాలలో మేనేజ్ ఇంక్యుబేట్ చేసి సపోర్ట్ చేస్తున్న ఒక సక్సెస్ ఫుల్ స్టార్టర్ గా ఎదిగిందని డాక్టర్ చంద్ర శేఖర గుర్తుచేశారు. ఇప్పుడు, కిసాన్ అగ్రి మాల్ ఒక ఫ్రాంచైజీ మోడల్ (ఫ్రాంచైజ్ ఓన్డ్ మరియు ఫ్రాంచైజ్ ఆపరేటెడ్) ద్వారా భారతదేశం అంతటా తన కార్యకలాపాలను విస్తరించడం ద్వారా తన ప్రయాణంలో తదుపరి దశను తీసుకుంటోందని, ఈ మోడల్ ను తక్కువ పెట్టుబడి అవసరాలతో "భాగస్వామి- స్నేహపూర్వకంగా" అభివర్ణించారు. భారతదేశంలోని గ్రామీణ యువత తమ అగ్రి ఇన్పుట్ షాపులను ఏర్పాటు చేసుకోవడానికి, వారి స్వంత వ్యాపారాలను సజావు గా నిర్వహించడానికి అందుబాటులోకి కిసాన్ అగ్రి మాల్ వారు తెచ్చారని డాక్టర్ చంద్ర శేఖర పేర్కొన్నారు. నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్) చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల మాట్లాడుతూ కిసాన్ అగ్రి మాల్ ఫ్రాంచైజీ మోడల్ అనేక ఎఫ్.పి.ఓ లకు (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్), అగ్రి గ్రాడ్యుయేట్లకు, అగ్రి ఇన్పుట్ రిటైల్ అవుట్లెట్లతో అగ్రిప్రెన్యూర్షిప్ ప్రారంభించడానికి కిసాన్ అగ్రి మాల్ ఫ్రాంచైజీ మోడల్ చాల సహాయపడుతుందని. వివరించారు. అలాగే ఈ కిసాన్ అగ్రి మాల్ "ఫ్రాంచైజీ మోడల్ వ్యవసాయ పరిశ్రమలో నిజంగా ప్రత్యేకమైనది గా ఉందని ఇది అన్ని భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఎక్కువగా ఉందని పేర్గొన్నారు. డాక్టర్ శరవణన్ రాజ్ మాట్లాడుతూ కిసాన్ అగ్రి మాల్ తన స్వంత రిటైల్ అవుట్లెట్లతో తన ప్రయాణాన్ని ప్రారంభించి, కోవిడ్'19 నుండి సవాళ్లను ఎదుర్కొని, కిసాన్ అగ్రి మాల్ గత: మూడేళ్లలో గణనీయమైన మైలురాళ్లను సాధించగలిగిందని, ఈ విజయాలలో ప్రధానంగా "కంపెనీని రీబ్రాండింగ్ చేయడం, రాయలసీమ ప్రాంతం మరియు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలను కవర్ చేయడానికి దాని రిటైల్ అవుట్లెట్లను విస్తరించడం మరియు దాని స్వంత ఉత్పత్తులను మార్కెట్కు పరిచయం చేయడం వంటివి ఉన్నాయని పేరొన్నారు. ఫ్రాంచైజీ తన రోజువారి వ్యాపారకలాపాలను నిర్వహించడానికి తగిన శిక్షణ, కిసాన్ అగ్రి మాల్ బ్రాండ్ పేరును మార్కెటింగ్ కార్యకలాపాలలో వినియోగించుకొని, వారి యొక్క వ్యాపారని పెంచుకోవడంలో గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదిగే అవకాశమునును గ్రామీణ యువతకు కిసాన్ అగ్రి మాల్ "ఫ్రాంచైజీ మోడల్" రూపంలో మీకు అందిస్తుందని కంపెనీ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ వెంకటస్వామి రెడ్డి సురసాని పేర్కొన్నారు. కిసాన్ అగ్రి మాల్ ఫ్రాంచైజ్ మోడల్ భారతదేశం అంతటా కంపెనీ తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించడానికి సహాయపడుతుందని రైతులకు మరింత చేరువలో ఉ ండుటకొరకు "భవిష్యత్తులో అవుట్పుట్ లింకేజ్ , ఇ-కామర్స్ వ్యాపారాన్ని పెంచుకోవడములో " మాకు సహాయపడుతుందని కంపెనీ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ సయ్యద్ దస్తగిరి పేర్కొన్నారు. కిసాన్ అగ్రి మాల్ (కామ్) 2019లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది . ఇది భారతదేశంలోని అగ్రికల్చర్ ఇండస్ట్రీలో అగ్రగామి స్టార్టప్లలో ఒకటి. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ అగ్రిప్రెన్యూర్షిప్ (సీఐఏ), మేనేజ్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ మేనేజ్ మెంట్), హైదరాబాద్ లో ఇంక్యుబేటీ, నాణ్యత, నమ్మకం మరియు వ్యవసాయ సలహాలకు పర్యాయపదంగా పేరుగాంచింది మూడు ప్రధాన సూత్రాలతో, కిసాన్ అగ్రి మాల్ మొత్తం అగ్రి వ్యాల్యూ చైన్ కవర్ చేస్తూ 'వన్-స్టాప్ డెస్టినేషన్" గా ప్రసిద్ధి చెందింది. కిసాన్ అగ్రి మాల్ (కామ్), కిసాన్ ఇ మార్ట్ మరియు కిసాన్ వారధి మార్కెటింగ్ ఛానెల్ల ద్వారా వ్యవసాయ సమస్యలకు పరిష్కారాలను అందిస్తూ, ఎరువులు, సేంద్రీయ ఎరువులు, బయో స్టిములంట్స్, పురుగుమందులు, స్ప్రేయర్లు, సీడ్లింగ్స్ ప్రత్యేక పోషకాలు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలను మరియు పంట కొనుగోళ్ళకు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తాయి.

ఈనాడు
epaper.eenadu.net

# కిసాన్ అగ్రిమాల్ ఫ్రాంచైజీ మోడల్ ఆవిష్కరణ

ఈనాడు, హైదరాబాద్: కిసాన్ అగ్రిమాల్ అంకుర సంస్థ దేశవ్యాప్తంగా తమ వ్యాపార విస్తరణ కోసం ఫ్రాంచైజీ మోడల్‌ను సోమవారం జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ (మేనేజ్)లో విడుదల చేసింది. మేనేజ్ డైరెక్టర్ జనరల్ పి.చంద్రశేఖర, డైరెక్టర్ శరవణన్‌రాజ్, నాబార్డు సీజీఎం చింతల సుశీల, కిసాన్ అగ్రిమాల్ డైరెక్టర్లు వెంకటస్వామి, దస్తగిరిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రశేఖర మాట్లాడుతూ 2019లో మేనేజ్ ఇంక్యుబేషన్‌లో అంకుర సంస్థగా ప్రయాణాన్ని ప్రారంభించి, వ్యవసాయ సమస్యలకు పరిష్కారాలను చూపుతూ, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పంటల కొనుగోళ్లకు అనుసంధానంగా నిలుస్తోందని తెలిపారు. కిసాన్ అగ్రిమాల్ ఫ్రాంచైజీ మోడల్ రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో పాటు వ్యవసాయ పట్టభద్రులకు రిటైల్ అవుట్‌లెట్‌లను ప్రోత్సహిస్తుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు.

Date : 10/10/2023 EditionName : TELANGANA
PageNo :

సాక్షి

# రైతుల భాగస్వామ్యంతో కిసాన్ అగ్రి మాల్స్

ఏజీవర్సిటీ: రైతుల భాగస్వామ్యంతో దేశ వ్యాప్తంగా నాణ్యమైన ఎరువులు, మందులు అందించేందుకు కిసాన్ అగ్రిమాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల అన్నారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజిమెంట్(మేనేజ్)లో కిసాన్ అగ్రిమాల్స్ ఫ్రాంచైజ్‌ను మేనేజ్ డైరెక్టర్ జనరల్ చంద్రశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కిసాన్ అగ్రిమాల్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 2 లక్షల మంది రైతులకు భాగస్వాములను చేస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు మేలైన మందులు, ఎరువులు అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే మాల్స్ ఉద్దేశమన్నారు. రైతులకు మరింత చేరువయ్యేందుకు భవిష్యత్తులో అవుట్ పుట్ లింకేజ్, ఇ-కామర్స్ వ్యాపారాన్ని పెంచుకోవడానికి ఇవి దోహదపడతాయన్నారు. దీంతో పాటు కిసాన్ ఈ మార్ట్, కిసాన్ వారిధి మార్కెటింగ్ ఛానల్‌ల ద్వారా వ్యవసాయ సమస్యలకు పరిష్కారాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజ్ వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ శరవణన్ రాజ్ ,కిసాన్ అగ్రి మాల్స్ డైరెక్టర్ వెంకటస్వామి రెడ్డి,సయ్యద్ దస్తగిరి పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ABN
ఆంధ్రజ్యోతి

# కిసాన్ అగ్రి మాల్ ఫ్రాంచైజ్‌లు



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ చంద్రశేఖర, నాబార్డ్ సీజీఎం సుశీల చింతల, కిసాన్ అగ్రి మాల్ సంస్థ ప్రతినిధులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 9(ఆంధ్రజ్యోతి): కిసాన్ అగ్రి మాల్ సంస్థ దేశవ్యాప్తంగా వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా ఫ్రాంచైజ్ మోడల్‌ను ప్రారంభించడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ(మేనేజ్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర, నాబా ర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల అన్నా రు. సోమవారం మేనేజ్‌లో కిసాన్ అగ్రి మాల్ ఫ్రాంచైజ్‌ను వారు ప్రారంభిం చారు. తెలంగాణలో ఇప్పటికే 45 కిసాన్ అగ్రి మాల్ సంస్థలను నడుపుతున్న సంస్థ దేశవ్యా ప్తంగా తమ సేవలను విస్తరించాలని ఆకాంక్షిం చారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉన్న వారికి సేవలందించడానికి కిసాన్ అగ్రి మాల్ ముందుకు రావడం సంతోషకరమన్నారు. వ్యవ సాయం, కోళ్ల పెంపకం, ఉద్యానరంగాలతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వివిధ సూచనలు, సలహాలు, మం దులు, విత్తనాలు కిసాన్ అగ్రి మాల్‌లో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. భవిష్యత్ అంతా వ్యవసాయ అనుబంధ రంగాలదేనని గుర్తు చేశారు. వ్యవ సాయ అనుబంధ వ్యాపారాలకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. కంపెనీ సహ వ్యవ స్థాపకులు, డైరెక్టర్ వెంకటస్వామిరెడ్డి మాట్లాడు తూ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో డిగ్రీ పూర్తి చేసిన వారిని వ్యాపారవేత్తలుగా ఎదగడానికి కిసాన్ అగ్రి మాల్ సంస్థ చేయూతనందిస్తోంద న్నారు. రూ. 3లక్షలు చెల్లించి, కిసాన్ అగ్రి మాల్ ఏర్పాటు చేయడానికి అనువైన భవనం చూపిస్తే తమ సంస్థ అందులో ఆకర్షణీయమైన కిసాన్ అగ్రి మాల్ ఏర్పాటు చేయడానికి, రూ. 5లక్షల విలువ చేసే ఎరువులు, పురుగు మందులు, విత్త నాలు అందజేస్తోందన్నారు. రైతులకు అన్ని విధా లుగా సేవలు అందిస్తామన్నారు. భారతదేశ వ్యాప్తంగా కంపెనీ కార్యకలాపాలను విస్తరించడా నికి కృషి చేస్తున్నామని కంపెనీ సహ వ్యవస్థాప కులు, డైరెక్టర్ సయ్యద్ దస్తగిరి తెలిపారు. కార్య క్రమంలో మేనేజ్ డైరెక్టర్‌లు డాక్టర్ శరవనన్‌రాజ్, డాక్టర్ సుబ్రమణి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

# కిసాన్ అగ్రిమాల్‌తో ఉత్తమ ఫలితాలు



ఫ్రాంచైజ్ మోడల్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న డా.చంద్రశేఖర్

వ్యవసాయ యూనివర్సిటీ, అక్టోబర్ 9: కిసాన్ అగ్రిమాల్ అందుబాటులో ఉంటే రైతులు దేశ వ్యాప్తంగా మంచి ఫలితాలు సాధిస్తారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్ మెంట్ డైరెక్టర్ జనరల్ , డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని ఎన్ఐఆర్‌డీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని ప్రాంతాలలో రిటైల్ చైన్ నెట్‌వర్క్‌ను పెంచడానికి తన ఫ్రాంచైజ్ మోడల్ ఎంతో అవసరమన్నారు. మోడల్ ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో 2 లక్షల రైతు స్థావరంతో 45 కోకో(కంపెనీ ఓన్డ్ అండ్ కంపెనీ ఆపరేటెడ్) అవుట్‌లెట్‌లను నడుపుతుందన్నారు. మెనేజ్‌మెంట్ అగ్రి రిటైల్ కార్య కలాపాలలో మంచి పరిజ్ఞానం , సప్లీ చైన్ మేనేజ్ మెంట్‌లో నైపుణ్యం , అండ్ అగ్రి రిటైలఅవుట్ లెట్లను స్థాపించడా నిక కావాల్సిన అన్ని రకాల తగిన చట్టబద్ధమైన లైసెన్స్‌లను కలిగి ఉందన్నారు. కిసాన్ అగ్రి మాల్ (కామ్) తన ఫోఫో (ఫ్రాంచైజ్ ఓన్డ్, ఫ్రాంచైజ్ ఆపరేటెడ్) మోడల్‌ను ను విడుదల చేశారు. నాబార్డ్ చీఫ్‌జనరల్ మేనేజర్ సుశీల చింతల ,వ్యవసాయ విస్తరణ , మేనేజ్ డా.శర్వాన్ రాజ్, డైరెక్టర్ వ్యవసాయం మాట్లాడుతూ వ్యవసాయ , అనుబంధ సంస్థల ప్రతిభ గల కంపెనీలను సేవలందించే సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ , అగ్రిప్రెన్యూర్ షిఫ్ (సీఐఏ) ని మెనేజ్ నిర్వహిస్తోందని , వ్యవసాయ రంగం సవాళ్లను పరిష్కరించడానికి అగ్రి స్టార్టప్‌లు ప్రోత్సహిస్తోందన్నారు. గ్రామీణ యువత అగ్రిఇన్‌పుట్ షాపులను ఏర్పాటు చేయడా నికి వారి స్వంత వ్యాపారాలను సజావుగా నిర్వహించడానికి కిసాన్ అగ్రిమాల్ ఎంతో తోడ్పాటు నందిస్తోందన్నారు. నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ) చీఫ్ జనరల్ మేనేజర్ సుశీలా చింతల మాట్లాడుతూ, ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్) అగ్రిగ్రాడుయేట్లకు , అగ్రి ఇన్‌పుడ్ రిటైల్ అవుట్ లెట్లతో అగ్రిప్రెన్యూర్ షిప్ ప్రారంభించడానకి కిసాన్ అగ్రిమాల్ ఫ్రాంచైజ్ మోడల్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఇది దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని సూచించారు. కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు శర్వానన్ రాజ్, సురసాని వెంకట్ రామిరెడ్డి , వ్యవస్థాపకులు డా. సయ్యద్ దస్తగిరి పాల్గొన్నారు.




मैनेज में आयोजित किसान एग्री मॉल (केएएम) के फ्रेंचाइज़ी ओन्ड एंड फ्रेंचाइज़ी ऑपरेटेड (एफओएफओ) को लांच करते मैनेज के महानिदेशक डॉ. पी. चंद्रशेखर, मुख्य महाप्रबंधक (नाबार्ड) सुशीला चिंतला, मैनेज के निदेशक (एग्रिकल्चरल एक्सटेंशन) डॉ. सर्वानंद राज एवं अन्य।